# మమత

కె. రమణమ్మ

తెల్లారితే ఉగాది పండుగ. రామయ్య గారు ఆరోజు సాయంత్రమే మార్కెట్ వెళ్ళి భార్యకు చేనేత గద్వాలా చీరొకటి కొన్నారు. ఆ చేత్తోనే వేపపువ్వు, మామిడి కాయలు, కూరగాయలు కూడా తెచ్చి పడేశారు.

పార్వతమ్మ ఇల్లువాకిలి పనిమనిషి చేత కడిగించేసి ముగ్గులు పెట్టేసింది. గుమ్మాలకు పసుపు పూసేసి బొట్లు పెట్టేసింది. ద్వారబంధాలకు తోరణాలు కట్టేసింది. కావలసిన సామాన్లు లిస్టువ్రాసి పనిమనిషి చేత తెప్పించేసింది.

పార్వతీ ట్రయిన్ వచ్చే వేళవుతున్నది. అలా స్టేషన్‌కు వెళ్ళి వస్తాను. భార్యతో చేప్పేసి చెప్పులు వేసుకుని వెళ్ళిపోయారు రామయ్యగారు. పార్వతమ్మ అబ్బాయి వస్తాడని స్నానానికి వేడినీళ్ళు కాచివుంచింది. కాఫీ డికాషను రడీగా తీసి వుంచి కొడుకుకోసం ఎదురుచూస్తూ వచ్చి వీధి గుమ్మంలో నుంచుంది.

వెళ్ళిన అర్ధగంటకే ఒంటరిగా తిరిగి వచ్చేరు రామయ్యగారు.

ఏమండీ అబ్బాయి రాలేదా ? ఆతృత వణచుకోలేక అల్లంత దూరంనుంచే అడిగింది పార్వతమ్మ.

లేదు పార్వతీ. ఈ మధ్య వాడికి ఆఫీసులో పనెక్కువగా వుందని వ్రాసేడు. ఈ రోజు రావడానికి వీలు పడలేదేమో. లోనికి వచ్చి పైమీది కండువాను స్టాండుమీద పడేసి వుసూరుమంటూ కుర్చీలో కూలబడ్డారు.

వాడిని చూసి అప్పుడే రెండు సంవత్సరాలు దాటిపోయింది ఈ రోజే వస్తాడనిఎంతో సరదా పడ్డానండి కళ్ళనీళ్ళు త్రిప్పుకుంటూ దిగాలుగా ముఖం పెలవేసింది పార్వతమ్మ.

దీనికే ఇంత బాధపడితా వెందుకు ? ఈ ఒక్క రాత్రేగా ఓపిక పట్టు. రేపుఉదయం తొమ్మిదయేసరికి వాడిక్కడే వుంటాడు చూడు. నీకేగాని నాకుమాత్రం బాధ లేదనుకున్నావా ? ఓర్చుకోవాలి పార్వతీ ప్రతి దానికి దిగులు పడిపోకూడదు అంటూ కాళ్ళు కడుక్కోవడానికి పెరట్లోనికి వెళ్ళిపోయేరు.

ఆ రాత్రి పార్వతికి నిద్ర పట్టలేదు కళ్ళు మూసినా తెరచినా రమేష్ కళ్ళలో మెదులు తున్నాడు. ఏముంది అబ్బాయి రావడానికి మధ్య అడ్డు ఈ ఒక్క రాత్రేగా ఓపిక పట్టాలి అనుకుంది. ఆ మాతృ హృదయం ఎంత తొందరగా కొడుకును చూస్తానా అని తహ తహ లాడుతున్నది. చిన్నప్పుడు రమేష్ ఉగాది పండుగ వస్తే చాలు ముందు రోజు సాయంత్రం యింటిపట్టునుండే వాడు కాదు. స్నేహితులతో కలిసి వేపపువ్వు, మామిడి కాయలు కోసుకొచ్చేవాడు. తను వేపకాయలు కూడా పచ్చడిలో పడేస్తానని వాడే స్వయంగా వేపపువ్వు వొలిచి గిన్నెలో వేసేవాడు. ఉదయాన్నే అందరికన్నా ముందులేచి తలంటే వరకు వూరుకునేవాడు కాదు. ఏమిటో పెర్రి సరదా. ఆ తల్లికి

క్రొత్త బట్టలేసుకుని తన టి పిల్లల నందరిని పిలుచుకొచ్చి తలో కాస్తా వుగాది పచ్చడి పెట్టి తనూ తినేవాడు ఉగాది పచ్చడంటే వాడికి ప్రాణం. త్వరగా లేవాలి. అబ్బాయి వచ్చేసరికి పనులు తెముల్చుకోవాలి అను కుంటూ నిద్రలోనికి జారిపోయింది పార్వతమ్మ.

ఈ రోజు ఒంటి గంట లేటుట పార్వతి నేను వీధిలో కెళ్ళి పనులు చూసుకుని అలా స్టేషన్ కెళ్ళి వస్తాను. చెప్పులేసుకుంటున్న రామయ్య గారు ఆగి మళ్ళీ.... అవును ఈ రోజు ఏమిటి చేస్తున్నావు అని అడిగేరు

అబ్బాయి కిష్టమని పాయసం, పులిహోర చేస్తున్నానండి

గుడ్. మధ్యాహ్నం మైసూర్ పాక్ కూడా చెయ్యి. అదంటే అబ్బాయి కిష్టం. వాడు వారం రోజులుంటానని వ్రాసేడు ఈ వారం రోజులలో వాడికేమిటేమిటి యిష్టమో అన్ని చేసి పెట్టేయి. అంటూ గుమ్మం వరకు వచ్చిన రామయ్యగారు ....

"మావయ్యగారు మీ రమేష్ పండక్కి రాలేదా" అంటూ లోనికివస్తున్న అబ్బాయిని చూసి ఆగిపోయేరు. రావోయ్ రఘూ, అబ్బాయి ఇంకా రాలేదు. ఈరోజు వస్తాడు. అందుకే స్టేషన్‌కు వెళుతున్నాను లోనికి వచ్చి కూర్చో అన్నారు.

లేదండి మధ్యాహ్నం వస్తాలెండి. తీరిగ్గా రమేష్ నేను సరదాగా కలిసి మాట్లాడు కోవచ్చు. వస్తానండి అంటూ వెంటనే తిరిగి వెళ్ళిపోయేడు. అతని వెనకే రామయ్యగారు వెళ్ళిపోయేరు.

పార్వతమ్మకు ఎంత త్వరగా కొడుకును చూస్తానన్న ఆత్రుత ఎక్కువైపోయింది.

పెరట్లోనికి వెళ్ళి నీళ్ళపొయ్యి సరిచేసి మంట పెట్టి వచ్చింది. వంటింట్లో ఒకకుంపటి మీద కాఫీ నీళ్ళు, మరో కుంపటిమీద ఇడ్లీ పాత్ర ఎక్కించింది మనస్సు ఏ పనిమీద సరిగ్గా లగ్నం కావటంలేదు. అయినాతప్పదు కదా అని చేస్తున్నది. బయట రిక్షా చప్పు డవడంతో పరుగున వీధి గుమ్మంలోనికి వచ్చి చూసింది. రిక్షాలోనుంచి ఎదురింటివారి అల్లుడు కూతురు దిగేరు దిగాలుగా మళ్ళీ ఇంట్లోనికి వెళ్ళిపోయింది. బాత్ రూంలో కుంకుడు కాయలు నలుగు పిండి సిద్ధంచేసి, చన్నీళ్ళతోడి వుంచి వస్తున్నాడేమోనని మళ్ళీ బయటికొచ్చి ఈ చివరనుంచి ఆ చివరకోసారి వీధంతా కలయ చూసింది.

బూట్లు టక టక లాడించు కుంటూ రోడ్డు మీద పాతికేళ్ళబ్బాయి నడుచుకు వెళ్ళి పోతున్నాడు.


శుభవార్త

ధాతువృద్ధిమాత్రలు: పురుషులు తమ శక్తియుక్తులు నిర్భయముగాను, విశ్వ యముగాను ఉపయోగించుటకు సర్వదా శ్రేష్ఠమైనవి. అధైర్యము చెందినవారు కొద్ది రోజులు వాడిన తేడా తెలిసికొన గలరు. పురుషులుమాత్రమేవాడవలెను.

40 మాత్రలు గల పసా రు. 7-50 పోసేజి 3-50 } రు. 11-00

MAN PHARMA
P. B. No. 353
VIJAYAWADA-2

వారికి మనియార్డరు చేసిన రిజిష్టర్డు పార్శిలుగా పంపబడును.

అచ్చం మా రమేష్ లాగే వున్నాడు రమేష్‌ను చూసినంత సంబర పడిపోయి ఆ అబ్బాయి కనుమరుగయ్యే వరకు చూసి మళ్ళ యేదో జ్ఞాపకం వచ్చి లోపలికి వచ్చింది.

అబ్బాయి దూర ప్రయాణంచేసి వస్తున్నాడు, ఎందరి కళ్ళు వాడి మీద పడ్డాయో రాగానే దృష్టి తీయాలి అనుకుంటూ చెంబుతో పారాయణ నీళ్ళు కలిపి పుంచి మళ్ళ వచ్చి వీధి వాకిల్లో నిలబడింది.

ఏం వదినా మీ అబ్బాయి యింకా రాలేదా ప్రక్కింటి పావిత్రమ్మ అడిగింది.

ఇంకా రాలేదో వదినా అంతా మా అదృష్టమే ఆ పాడు రైలు గంట లేటుట అనగా అప్పక్క ఈ రోజే లేటవాలి పార్వతమ్మ ఏదో అనే లోపల రామయ్యగారు కిందికి మౌనంగా వీధి మెట్లెక్కారు

"ఏమండీ. ఈ రోజు కూడా అబ్బాయి రాలేదా !" భర్త వెనకే లోనికి వచ్చింది.

"లేదు పార్వతీ. ఉత్తరంలో అంత స్పష్టంగా వ్రాసెడు. మరి ఎందుకు రాలేదో అర్థం కావటంలేదు. ఒకవేళ సెలవు దొరకలేదేమో' బాధగా తల వంచుకుని కుర్చీలో కూర్చున్నారు.

"వ్రాసేక రాకుండా ఉండడండీ అబ్బాయి. ఒంట్లో ఆరోగ్యం సరిగ్గాలేక రాలేకపోయి వుంటాడు. కొత్తమావాళ్ళ రోజులు. ఊర్లో కూడా ఏమీ బాగోలేదు అబ్బాయి ఎలా వున్నాడో ఏమిటో. ఒంటరిగా హోటల్ భోజనం." ఆమె కళ్ళలో నీళ్లు సుడులు తిరిగాయి.

"ఛ ఛ ; ఊరుకో పండుగ పూట ఏడుపేమిటి ? లేనిపోనిది ఊహించుకుని బాధపడతా వెందుకు ?

నా బాధ మీకేం తెలుస్తుందండి. అబ్బాయిని చూడాలని నా మనసెంత ఆతృత పడుతున్నదో మీకేం అర్థమౌతుంది, వస్తాడంటే ఎంతో సంబరపడ్డాను కొంతంత ఆశ పెంచుకున్నాను

ఆమె గొంతు జీరబోయింది.

"అయినా ఇప్పుడేం అయిందని వాడు రాకపోతే రెండు మూడు రోజుల్లో కారణం తెలియచేస్తూ కనీసం ఉత్తరమైనా వస్తుంది. ఆ ఉత్తరం చూసుకుని మనిద్దరం వాడి దగ్గరికే వెళ్ళి చూసి వద్దాం." బాధ పడకు. భార్యకు ఎన్నోవిధాల నచ్చ చెప్పేరు.

పార్వతి ఉత్తరం వచ్చింది.

ఎక్కడినుంచండీ. అబ్బాయేనా వ్రాశాడు వంటింట్లో నుంచి పరుగు పరుగున వచ్చింది పార్వతమ్మ.

అబ్బాయే వ్రాశాడు

ఏకీ టేబిల్ మీద కళ్ళద్దాలిలా పట్రా కుర్చీలో సర్దుకూర్చున్నారు రామయ్యగారు

"త్వరగా చదవండి కళ్ళద్దాలను తెచ్చి యిచ్చి ఆ వుత్తరం వైపు ఆతృతగా చూసింది.

రామయ్యగారు చదవడం మొదలు పెట్టారు

నాన్నగారికి నమస్కరించి....

నిన్ననే మీ కోడలు దగ్గరనుంచి ఉత్తరము వచ్చింది పిల్లలిద్దరు కులాసాగా వున్నట్లు వ్రాసింది ఇక్కడ సుశీల, పిల్లలు లేకపోవడంతో ఇల్లంతా బోసిగావుంది. నాకేమిటో తోచక ఇంటికే రాబుద్ధి కావడం లేదు. అక్కడ బాబిగాడు బాగా అల్లరిచేస్తున్నాడట. వెధవను చూసి చాలా రోజులయింది. ఎప్పుడూ వాడే నా కళ్ళల్లో మెదులుతున్నాడు. ఎలా వున్నాడో ఏమిటో ? వాడిని చూడాలనిపించి మా అత్తవారి వూరు ఈరోజే బయలుదేరి వెళ్ళిపోతున్నాను. వీలుంటే మరొకసారి అక్కడకు వస్తాను. అమ్మకు నా నమస్కారములు వుంటా ! ఇట్లు రమేష్. ★